నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

మంగళవారం 31 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 31, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 12



డోర్నకల్‌లో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- మరోసారి మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి
- ఎన్నికలొచ్చినప్పుడు గంగిరెద్దుల్లా కాంగ్రెస్ నాయకులు వస్తరు
- వారికి ఏ ఊరు, ఏ తండా ఎక్కడ ఉంటదో తెలుసా..?
- బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి
- డోర్నకల్ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్

8

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- పోస్టల్ బ్యాలెట్ పంపిణీకి అధికారులను సన్నద్ధం చేస్తున్నాం
- ఎపిక్ కార్డులను ఓటర్లకు సత్వరమే పంపిణీ చేసేందుకు ప్రత్యేక చర్యలు
- కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్‌సింగ్
- ఎన్నికల ఉన్నతాధికారుల వీడియో కాన్ఫరెన్స్

2




తొర్రూరు మండలంలో గ్రామాల వారీగా బీఆర్‌ఎస్ శ్రేణులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి దయార్‌రావు, పక్కన సత్యవతిరాథోడ్, బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి నూకల నరేశ్‌రెడ్డి తదితరులు

# స్కాములా.. స్కీములా..?

*అవినీతి కాంగ్రెస్ కావాలా.. పథకాల బీఆర్‌ఎస్ కావాలా..?*

- హామీలన్నీ నెరవేర్చిన ఏకైక నాయకుడు కేసీఆర్
- మూడు గంటలకు మించి కరెంటొద్దంటున్న హస్తం పార్టీ
- ఆ పార్టీ వస్తే అరిగోస పడుతం
- 24 గంటల కరెంటిస్తున్న కేసీఆర్
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పౌరసత్వం లేని వాళ్లకు ఈ ప్రాంతంలో ఓటడిగే హక్కుందా?
- ప్రజల కష్టసుఖాల్లో వెంట నడుస్తున్న ఎర్రబెల్లి
- ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలి
- మంత్రి సత్యవతిరాథోడ్

8

స్కాములు చేసిన కాంగ్రెస్ కావాలో.. స్కీములు అందిస్తున్న బీఆర్‌ఎస్ పాలన కావాలో ప్రజలు ఆలోచించాలని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ కోరారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ హస్తం పార్టీ మూడు గంటలకు మించి కరెంటొద్దంటున్నదని, ఆ పార్టీ వస్తే అరిగోస పడుతమని అన్నారు. 24 గంటల కరెంటిస్తూ, అన్ని హామీలను నెరవేర్చిన ఏకైన నాయకుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. పౌరసత్వం లేని వాళ్లకు ఈ ప్రాంతంలో ఓటడిగే హక్కుందా అని మంత్రి సత్యవతిరాథోడ్ ప్రశ్నించారు. ప్రజల కష్టసుఖాల్లో వెంట నడుస్తున్న ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

*- తొర్రూరు, అక్టోబర్ 30*

# తగ్గేదే లేదట..!

*పోటీలోనే ఉంటామంటున్న భంగపాటు నేతలు*



- అసంతృప్తి సెగలతో కాలుతున్న కాంగ్రెస్సు
- పశ్చిమంలో నేనే : జంగా
- వర్ధన్నపేట టికెట్ నాదే : నమిండ్ల
- అసంతృప్తిలోనే ఇనుగాల, ఎర్రంరెడ్డి
- వరంగల్ తూర్పు, మానుకోటలోనూ ఇదే తీరు
- హుస్నాబాద్‌లో స్వతంత్రంగా పోటీకి అల్గిరెడ్డి సిద్ధం!?

IV

కాంగ్రెస్‌లో టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు పోటీలో తగ్గేదే లేదని తెగేసి చెబుతున్నారు. ఆ పార్టీ రెండో జాబితా వెలువడినకాన్నుంచి అసంతృప్తితో రగిలిపోతున్న ఆశావహులు, పార్టీ పెద్దలు బుజ్జగించినా ససేమిరా అంటున్నారు. ఇన్నాళ్లూ పార్టీ కోసం పని చేసిన తమను కాదని, అప్పటికప్పుడు చేరిన వారికి పెద్దపీట వేయడంపై తీవ్రంగా మండిపడుతున్నారు. తమ అనుచరులు, కార్యకర్తలతో సమావేశమవుతూనే భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. వరంగల్ పశ్చిమం నుంచి జంగా రాఘవరెడ్డి, హుస్నాబాద్ నుంచి అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పోటీలో ఉండేందుకే నిర్ణయించుకున్నారు. మరోవైపు వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, మహబూబాబాద్ నియోజకవర్గాల్లోనూ అసంతృప్త నేతలు కాంగ్రెస్‌తో అంటీముట్టన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు.

*- వరంగల్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలే

8లో

- ప్రభుత్వరంగ సంస్థలను అమ్మి ప్రజా ధనాన్ని కొల్లగొట్టిన బీజేపీ
- బీఆర్‌ఎస్ వస్తే కరెంట్ ఫుల్, రూ. 400కే గ్యాస్
- పోడు రైతులకు పట్టాలు ఇచ్చి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే
- మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



ప్రచారంలో భాగంగా వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్